Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, జూన్ 8, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## స్పేష్ మిషన్‌లో భాగస్వామ్యంనా అదృష్టం: శుభాన్షు

రేపు ఐఎస్ఎస్‌కు పయనం



న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక ఆక్జియం-4 స్పేష్ మిషన్‌లో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని భారత వ్యోమగామి శు భాన్షు శుక్లా (39) చెప్పారు. మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి స్పేస్‌ఎక్స్ డ్రాగన్ ఎయిర్‌క్రాఫ్ట్‌లో ఆయన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకోబోతున్నారు. అమెరికాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి మంగళవారం సాయంత్రం 5.52 గంటలకు ఫాల్కన్-9 రాకెట్ ద్వారా వారి ప్రయాణం ప్రారంభం కానుంది. ఇదొక అద్భుతమైన ప్రయాణం అవుతుందని భావిస్తున్నట్లు శు భాన్షు చెప్పారు.

# సామాజిక న్యాయానికే పెద్దపీట

## ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ సామాజిక వర్గ నేతకు కేబినెట్ విస్తరణలో చోటు

- తాజా విస్తరణతో ఎనిమిదికి చేరనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మంత్రుల సంఖ్య
- కేబినెట్‌లో సగానికి పైగా బడుగు, బలహీనవర్గాల నేతలు
- సీఎం రేవంత్‌తో కలిసి నలుగురు రెడ్డి మంత్రులు. వెలమ, బ్రాహ్మణ, కమ్మ నుంచి ఒక్కొక్కరు
- మలి విస్తరణలోనూ బీసీ, ఎస్టీలకు అవకాశం... చీఫ్ విప్ పదవి రెడ్డి సామాజికవర్గానికే









హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయానికే పెద్దపీట వేసింది. ఇప్పటికే ఉన్న కేబినెట్ కూర్పును బేరీజు వేసుకొని మరీ సామాజిక న్యాయం కల్పించామనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లేలా మంత్రులను ఎంపిక చేసింది. ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ నాయకుడికి మాత్రమే విస్తరణలో అవకాశం కల్పించింది. విస్తరణకు ముందు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న 12 మంది మంత్రుల్లో (ముఖ్యమంత్రితో సహా) నలుగురు రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఏడుగురు అగ్రవర్ణాలకు చెందిన మంత్రులున్నారు. వీరితోపాటు ఇద్దరు బీసీ, ఇద్దరు ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు కేబినెట్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ముగ్గురు బీసీ, ఎస్సీ నేతలకు కేబినెట్‌లో అవకాశం కల్పించింది. దీంతో ప్రస్తుతం కేబినెట్‌లోని 15 మంది సభ్యు ల్లో అగ్రవర్ణాల కంటే అధికంగా 8 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకు స్థానం కల్పించినట్టయ్యింది. ఓసీ నేతలను ఏడుగురికి మాత్రమే పరిమితం చేసింది. కేబినెట్‌లో ఓసీల కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులను ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా సగానికిపైగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన నేతలుండేలా జాగ్రత్త తీసుకుందని స్పష్టమవుతోంది. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలతో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వాకిట శ్రీహరి, సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, ఉత్తమ్, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఇందుకోసం రెడ్డి సామాజిక వర్గాల నేతల్లో మంత్రి పదవులు చేపట్టేందుకు అర్హులైన సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వెలమ వర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్‌రావు లాంటి నేతలను కూడా పట్టించుకోలేదు. ఇదే క్రమంలో సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్, ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం ఇవ్వాలన్న డిప్యూటీ సీఎం భట్టిల విజ్ఞప్తులు, మంత్రి పదవి ఇస్తామని అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ అధిష్టానం పక్కన పెట్టడం గమనార్హం.

### కీలక పదవులూ వారికే

మంత్రివర్గం సంగతి అటుంచితే.. అసెంబ్లీలో మిగిలిన పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే ప్రాధాన్యం లభించింది. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ (ఎస్సీ) ఉండగా ఎస్టీ (లంబాడా) వర్గానికి చెందిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించనుంది. ప్రస్తుతం విప్‌గా ఉన్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (ఎస్సీ)కి

(మిగతా 2వ పేజీలో)

## మంత్రివర్గంలోకి గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- దైవసాక్షిగా ప్రమాణం చేసిన ముగ్గురు..
- హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు
- సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసిన కార్యక్రమం..
- 12:13-12:22 గంటల మధ్య ప్రమాణం
- ఎట్టకేలకు ఏడాదిన్నర తర్వాత కుదిరిన ముహూర్తం..
- 15కు చేరిన కేబినెట్ సభ్యుల సంఖ్య
- ఇంకా మూడు బెర్తులు ఖాళీనే..

## ప్రజలతో మమేకమయ్యేవాళ్లే రాజకీయాల్లో రాణిస్తారు

- దత్తాత్రేయ 'ఆత్మకథ'పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి
- పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్
- హాజరైన వెంకయ్య, చంద్రబాబు, పలువురు గవర్నర్లు
- సమాజం కోసం పనిచేయడమే రాజకీయం: దత్తాత్రేయ



## మహిళా సాధికారతకు... 11 ఏళ్లుగా కృషి: మోదీ

ప్రభుత్వ అండతో వారి కలలు సాకారం: మోదీ





## నేడు సిట్ ముందుకు ప్రభాకర్‌రావు!

- హైదరాబాద్‌కు చేరుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్
- అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు
- విచారణకు ప్రశ్నావళి సిద్ధం చేసుకున్న అధికారులు



## అనుమానాలుంటే హైకోర్టుకు వెళ్లండి

నేరుగా లేఖ రాస్తే బదులిస్తాం

రాహుల్ గాంధీకి ఈసీ స్పష్టీకరణ

## మాగంటి గోపీనాథ్‌కు కన్నీటి వీడోలు

- గుండెపోటుతో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున
- కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ ప్రభుత్వ లాంఛనాలతో
- అంత్యక్రియలు సిఎం రేవంత్, పలువురు మంత్రుల నివాళి మాగంటి
- భౌతికకాయాన్ని చూసి విలపించిన కెసిఆర్ పాడె మోసిన కెటిఆర్,
- హరీశ్‌రావు గోపీనాథ్ మృతి పట్ల చంద్రబాబు సహా ప్రముఖుల సంతాపం



హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీ కి చెందిన జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్(62) కన్నుమూశారు. గత మూడు రో జులుగా గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో ఆయన తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 5న ఇంట్లో ఉన్న సమయంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షిం చి, ఆయన కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్లు నిర్ధారించారు. వెంటనే సిపిఆర్ చేయడంతో గుండె స్పందించింది. అనంతరం నాడీ, రక్తపోటు సా ధారణ స్థితికి రావడంతో ఐసియులో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు.అయితే, మా గంటి గోపీనాథ్ గత కొంతకాలంగా కిడ్నీ సం బంధిత సమస్యలతో కూడా పోరాడుతున్నారు. గుండెపోటుతో మూడు రోజులుగా చికిత్స పొందుతున్నప్పటికీ, ఆరోగ్యం విషమించడం తో ఆదివారం ఉదయం 5:45 గంటల ప్రాం తంలో తుదిశ్వాస విడిచారని వైద్యులు తెలిపా రు. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

సోమవారం,
జూన్ 9, 2025

# సామాజిక న్యాయానికే పెద్దపీట

మంత్రివర్గంలో అవకాశం కల్పించగా, మిగిలిన ఇద్దరు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యలు బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే. ఈ నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్థానంలో ఖాళీ అయిన విప్‌తోపాటు చీఫ్ విప్ పదవులు మాత్రమే అగ్రవర్ణాలకు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేదంటే అడ్లూరి లక్ష్మణ్ స్థానాన్ని మరోమారు ఎస్సీ నేతతో భర్తీ చేస్తే..ఒక్క చీఫ్ విప్ మాత్రమే రెడ్డి సామాజికవర్గానికి వస్తుంది. ఈ పదవిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిలలో ఒకరిని వరించే అవకాశాలున్నాయి. స్థానిక ఎన్నికల అనంతరం మరోమారు కేబినెట్ విస్తరణ ఉంటుందనే వార్తలు కూడా వస్తున్నాయి. ఆదివారం జరిగిన విస్తరణ అనంతరం కేబినెట్‌లో నియమించుకునేందుకు వీలున్న మూడు స్థానాలను అప్పుడు భర్తీ చేయొచ్చు. అప్పుడు కూడా కేవలం ఒక్కటి మాత్రమే అగ్రవర్ణాలకు వస్తుందని, ఒకటి బీసీ, మరోటి ఎస్టీ లేదా మైనార్టీ సామాజికవర్గాలకు కేటాయిస్తారనే చర్చ జరుగుతోంది. మొత్తం మీద తాజా విస్తరణ తరహాలోనే భవిష్యత్‌లో జరిగే విస్తరణలోనూ అగ్రవర్ణాలతో పోలిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలకే ప్రాధాన్యం ఇవ్వాలని, అగ్రవర్ణాలకు ఇతర పదవులు కేటాయించాలనే యోచనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉన్నట్టు అర్థమవుతోంది.

### మంత్రివర్గంలోకి గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్: రాష్ట్ర మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్)లు ప్రమాణ స్వీకారం చేశారు. ఊహించినట్టుగానే ఈ దఫాలో ఈ ముగ్గురికే మంత్రులుగా అవకాశం లభించింది. ఆదివారం మధ్యాహ్నం 12:13 నిమిషాలకు రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసింది. జాతీయ గీతాలాపన అనంతరం తొలుత వివేక్ వెంకటస్వామి, ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్, అనంతరం వాకిటి శ్రీహరిల చేత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణం చేయించారు. దైవ సాక్షిగానే వివేక్ ఇంగ్లిష్‌లో, మిగిలిన ఇద్దరు తెలుగులో ప్రమాణం చేశారు. ఈ ముగ్గురిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు పూలబొకేలు ఇచ్చి అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మరోమారు జాతీయగీతాలాపనతో 12:22 నిమిషాలకు ప్రమాణ కార్యక్రమం ముగిసింది. నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి





కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కొత్త మంత్రుల కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు, కేబినెట్ మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు.

### మరో మూడు బెర్తులు ఖాళీగానే...

కొత్తగా ముగ్గురు ప్రమాణం చేయడంతో రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్య 15కు చేరింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, మరో 11 మంది కేబినెట్‌లో ఉన్నారు. వీరికి తోడు మరో ముగ్గురు కొత్తగా మంత్రులు కాగా, ఇంకా మూడు బెర్తులు ఖాళీగానే ఉండిపోయాయి. ఈ మూడు బెర్తులను కూడా వీలున్నంత త్వరలోనే భర్తీ చేయాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రెండో దఫా కేబినెట్ విస్తరణ ఉంటుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సరిగ్గా సంవత్సరం ఏడు నెలల తర్వాత విస్తరణకు ముహూర్తం కుదిరింది. 2023, డిసెంబర్ 7న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగా, మళ్లీ 2025, జూన్ 8న తొలిదఫా విస్తరణ జరిగింది. అదిగో.. ఇదిగో అంటూ పలుమార్లు వాయిదా పడిన అనంతరం ఎట్టకేలకు ముగ్గురిని కేబినెట్‌లో తీసుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

# ప్రజలతో మమేకమయ్యేవాళ్లే రాజకీయాల్లో రాణిస్తారు

**దత్తాత్రేయ 'ఆత్మకథ'పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి**

**పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్**

**హాజరైన వెంకయ్య, చంద్రబాబు, పలువురు గవర్నర్లు**

**సమాజం కోసం పనిచేయడమే రాజకీయం: దత్తాత్రేయ**



హైదరాబాద్: ప్రజలతో నిత్యం సంబంధాలు కొనసాగించే వారికే నాయకుడిగా గుర్తింపు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారంతా నిరంతరం ప్రజల్లో ఉంటేనే విజయం సాధిస్తారని పేర్కొన్నారు. తాను స్కూలింగ్ బీజేపీలో, కాలేజీలో టీడీపీ అధినేత చంద్రబాబు వద్ద చేసి, ఉద్యోగం రాహుల్‌గాంధీ వద్ద చేస్తున్నా అని వ్యాఖ్యానించారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ'పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ పుస్తకాన్ని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డితోపాటు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, ఒడిశా గవర్నర్ హరిబాబు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, శ్రీనివాసవర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ. 'ఇటీవల నీతి అయోగ్ సమావేశం అనంతరం భోజన సమయంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ.. నీ సహచరుడు అక్కడున్నాడు అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును చూపించారు. అందుకు నేను స్పందిస్తూ.. నా స్కూలింగ్ అంతా మీ వద్ద (బీజేపీ) జరిగింది. కాలేజీ స్టడీ ఆయన (చంద్రబాబు) దగ్గర, ఇప్పుడు ఉద్యోగం రాహుల్‌గాంధీ వద్ద చేస్తున్నా అని బదులిచ్చాను. నాకు చాలామంది బీజేపీ నేతలతో స్నేహముందని వివరించాను'అని వెల్లడించారు.

### దత్తాత్రేయ ప్రజల మనిషి

హోదాలతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్య ఉన్న వ్యక్తి బండారు దత్తాత్రేయ అని సీఎం రేవంత్ కొనియాడారు. 'దత్తాత్రేయ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదు. ప్రజల మనిషి. అందుకే అన్నిపార్టీల నేతలు ఈ కార్యక్రమానికి వచ్చారు. గౌలిగూడ నుంచి గవర్నర్ వరకు ఎన్నో పదవుల్లో కొనసాగిన దత్తాత్రేయ నిత్యం ప్రజలు, కార్యకర్తలతోనే ఉంటారు. హైదరాబాద్‌లో మాస్ నేతలు ఇద్దరే. ఒకరు పీ.జనార్ధన్‌రెడ్డి, మరొకరు బండారు దత్తాత్రేయ. నగర ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా వీరిలో ఒకరికి చెప్పుకునేవారు. ప్రస్తుతం రాజకీయాల్లోకి రావాలనుకునేవారు వీళ్లను ఆదర్శంగా తీసుకోవాలి'అని సూచించారు.

### కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు: రామ్‌నాథ్ కోవింద్

ఉత్తర్‌ప్రదేశ్‌లో పుట్టి పెరిగిన తాను తెలుగు రాష్ట్రాలను రెండో ఇళ్లుగా పరిగణిస్తానని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. బండారు దత్తాత్రేయతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని తెలిపారు. దత్తాత్రేయ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల కోసం ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, దేశవ్యాప్తంగా ఈఎస్ఐ, ఈపీఎఫ్ఓ సేవలు మెరుగపర్చడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. 'దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తి దత్తాత్రేయ. ఇక్కడ ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. కానీ, ఆయనను హరియాణా గవర్నర్‌గా నియమించారు. అక్కడ జీరో డిగ్రీ కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఎలా పనిచేస్తారని ఆయననే అడిగాను. ఎక్కడున్నా ప్రజలకు సేవ చేయడమే తన ధర్మమని దత్తాత్రేయ చెప్పారు'అని కోవింద్ వివరించారు.

### లేఖలకు బ్రాండ్ అంబాసిడర్: చంద్రబాబు

హైదరాబాద్ అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో కృషి చేసిన వ్యక్తి బండారు దత్తాత్రేయ అని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు కొనియాడారు. నిబద్ధత, అంకితభావం, జాతీయత, సేవ, సమగ్రత కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. అలాయ్ బలాయ్ అంటేనే దత్తాత్రేయ గుర్తొస్తారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను సీఎంగా ఉన్నప్పుడు పలు అంశాలపై దత్తాత్రేయ పెద్ద సంఖ్యలో లేఖలు రాశారని, ఆయన లేఖలకు బ్రాండ్ అంబాసిడర్ అని చమత్కరించారు.

### దత్తాత్రేయకు వ్యక్తిగత జీవితం లేదు: వెంకయ్యనాయుడు

బండారు దత్తాత్రేయకు వ్యక్తిగత జీవితమంటూ ఏమీ లేదని, ప్రజలే ఆయన జీవితమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. ప్రస్తుత నాయకులు డైపర్స్ మార్చినట్టు పదవుల కోసం పార్టీలు మారుతుండటంతో రాజకీయాలు చులకన అయ్యాయని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సంస్కారవంతంగా ఉండాలని సూచించారు. కానీ, ఇప్పుడు వ్యక్తిగత దూషణలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు.

### సమాజం కోసం పనిచేయడమే రాజకీయం: దత్తాత్రేయ

రాజకీయాలంటే వృత్తి, వ్యాపారం కాదని బండారు దత్తాత్రేయ అన్నారు. సమాజం కోసం పనిచేయడమే రాజకీయమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాజకీయాల్లోకి రావాలనుకునే వాళ్లు సమాజంతో మమేకం అవ్వాలని, ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పోరాడితే పదవులు అవే వస్తాయని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలే తన కుటుంబమని, వాళ్లే తన ఆస్తి అని చెప్పారు. అలాయ్‌బలాయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యకక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు... 11 ఏళ్లుగా కృషి: మోదీ



న్యూఢిల్లీ: దేశంలో మహిళల అభివృద్ధి, సాధికారతకు తమ ప్రభుత్వం 11 ఏళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'మహిళల నేతృత్వంలో అభివృద్ధి'కి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు. సైన్స్, విద్య, క్రీడలు, స్టార్టప్స్, సైనిక దళాలు సహా అన్ని రంగాల్లో నారీమణులు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రస్తావించారు. వాటితో నారీమణులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛభారత్, జన్‌ధన్ యోజన వంటి కార్యక్రమాలతో మన అడపడుచుల గౌరవం పెంచామని తెలిపారు. పేద గృహిణులకు ఉజ్వల యోజన కింద 10 కోట్లకు పైగా వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, మహిళా వ్యాపారవేత్తలకు ముద్రా రుణాలు అందజేశామని గుర్తుచేశారు. పీఎం ఆవాస్ యోజన కింద మహిళల పేరిటే ఇళ్లు ఇస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ అండతో సోదరీమణులు వారి కలలు సాకారం చేసుకుంటున్నారని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో వారు చురుగ్గా పాల్గొంటున్నారని కొనియాడారు. ఆడ శిశువులను కాపాడుకోవాలన్న లక్ష్యంతో తీసుకొచ్చిన 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమంతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని, ఇదొక ఉద్యమంగా మారిందని మోదీ వివరించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. 2011%-%13లో ప్రతి లక్ష మందిలో 167 మంది గర్భిణులు ప్రసవాల సమయంలో మరణించేవారని, 2019-21 నాటికి అది 93కు తగ్గిందని పేర్కొన్నారు. 2019లో దేశంలో మంచినీటి కనెక్షన్ ఉన్న ఇళ్లు 3.23 కోట్లు కాగా 2025 మే నాటికి 15.64 కోట్లకు పెరిగాయన్నారు. సమాజంలో అన్ని వర్గాల మహిళల సంపూర్ణ అభివృద్ధే తమ ధ్యేయమని ప్రధాని స్పష్టం చేశారు.

### మోదీ పాలనకు నేటితో పదకొండేళ్లు

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ సోమవారం 11 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ప్రధానిగా మూడో టర్మ్‌లో ఆయన పదవీ కాలానికి సోమవారంతో ఏడాది పూర్తవనుంది. 2024 జూన్ 9న మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం తెలిసిందే. తొలి రెండు దఫాలకు భిన్నంగా మూడోసారి బీజేపీ సంపూర్ణ మెజార్టీకి కాస్త దూరంలోనే ఆగిపోయింది. దాంతో జేడీ(యూ), టీడీపీ తదితర పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. మూడో టర్మ్‌లో తొలి వార్షికోత్సవ వేడుకలకు బీజేపీ శ్రేణులు సిద్ధమయ్యాయి. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 16 ఏళ్ల 286 రోజుల పాటు పదవిలో కొనసాగారు. ఇందిరా గాంధీ 11 ఏళ్ల 59 రోజులతో రెండో స్థానంలో ఉన్నారు. మరో రెండు నెలల్లో ఆమె రికార్డును మోదీ అధిగమించనున్నారు.

# మాగంటి గోపీనాథ్‌కు కన్నీటి వీడోలు

విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం ఉదయం ఎఐజి హాస్పిటల్ నుంచి మాగంటి గోపీనాథ్ పార్థివ దేహాన్ని మాదాపూర్ కావూరి హిల్స్‌లోని ఆయన నివాసానికి తరలించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆస్పత్రికి చేరుకుని గోపీనాథ్ భౌతికకాయాన్ని అక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేతలతో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున మాగంటి నివాసానికి తరలివెళ్లారు.

### మూడుసార్లు ఎంఎల్‌ఎగా..

తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్ స్ఫూర్తితో మాగంటి గోపీనాథ్ 1982లో టిడిపిలో చేరారు. 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఎన్‌టిఆర్ స్వయంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. 2014లో తొలిసారి టిడిపి నుంచి ఎంఎల్‌ఎగా గెలుపొందారు. ఆ తర్వాత 2018లో టిఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్)లో చేరారు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించారు. అనంతరం 2023లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచారు. మాగంటి గోపీనాథ్ వరుసగా మూడుసార్లు ఎంఎల్‌ఎగా ఆయన గెలుపొందారు. 2022లో బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగానూ మాగంటి గోపీనాథ్ పనిచేశారు.

### అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు

జూబ్లీహిల్స్ ఎంఎల్‌ఎ మాగంటి గోపీనాథ్ అంతిమ సంస్కారాలు కన్నీటి వీడ్కోలు నడుమ జరిగాయి. ఆదివారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మాగంటి అంత్యక్రియలు నిర్వహించారు. మాదాపూర్‌లోని నివాసం నుంచి మొదలైన మాగంటి అంతిమయాత్రలో కెటిఆర్, హరీష్ రావు కలిసి పాడె మోసారు. పోలీసులు మాగంటి భౌతికకాయానికి గౌరవ వందనం సమర్పించారు. గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి అధికారిక లాంఛనాలను పూర్తి చేశారు. మహా ప్రస్థానంలో జరిగిన అంత్యక్రియల్లో కెటిఆర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేటర్లు, ముఖ్య నేతలు, కార్యకర్తలు, మాగంటి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు తుది నివాళులర్పించారు.

### నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాగంటి భౌతిక కాయానికి సిఎం రేవంత్‌రెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. మాగంటి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావులతో పాటు పలువురు ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతినిధులు మాగంటి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యలను ఓదార్చారు.

# నేడు సిట్ ముందుకు ప్రభాకర్‌రావు!

**హైదరాబాద్‌కు చేరుకున్న ఎస్ఐబీ మాజీ చీఫ్**

**అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు**

**విచారణకు ప్రశ్నావళి సిద్ధం చేసుకున్న అధికారులు**

హైదరాబాద్: రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆ విభాగం మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు సోమవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. సుదీర్ఘకాలం అమెరికాలో తలదాచుకున్న ఆయనపై ఎల్ఓసీ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయించిన పోలీసులు ఆయన పాస్‌పోర్టునూ రద్దు చేయించారు. గత నెల్లో సుప్రీంకోర్టు స్వల్ప ఊరట ఇవ్వడంతో ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆయన అమెరికాలోని భారత ఎంబసీకి పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకుని, గత శుక్రవారం ఎమర్జెన్సీ సర్టిఫికెట్ పొందారు. దీని ఆధారంగా ఆయన ఆదివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. నిర్ణీత గడువులోగా సిట్ ఎదుట వి చారణకు హాజరుకావాల్సి ఉండటంతో సోమ వారం జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాల యానికి రానున్నారని సమాచారం. అక్కడే అధికారుల ఎదుట విచారణకు హాజరవుతారు.

### అన్ని నివేదికలు క్రోడీకరించి...

ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన తర్వాత పోలీసులు నలుగురు నిందితులు పి.రాధాకిషన్‌రావు, ఎన్.భుజంగరావు, ఎం.తిరుపతన్న, డి.ప్రణీత్‌రావులను అరెస్టు చేశారు. మరో నిందితుడు శ్రవణ్‌కుమార్‌రావుకు సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ ఐదుగురితోపాటు పదుల సంఖ్యలో సాక్షుల్ని విచారించి వాంగ్మూలాలు నమోదు చేశారు. టెలికం సర్వీసు ప్రొవైడర్లతోపాటు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నుంచి అనేక నివేదికలు పొందారు. వీటన్నింటినీ క్రోడీకరించిన పోలీసులు ప్రభాకర్‌రావును ప్రశ్నించడానికి ప్రశ్నావళి సిద్ధం చేశారు. వీటి ఆధారంగా ఆయన్ను సుదీర్ఘంగా విచారించాల్సి ఉందని, అవసరమైతే ఆయన రెండు మూడుసార్లు విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు. అరెస్ట్ నుంచి ఊరట ఇస్తూ పోలీసుల విచారణకు పూర్తిగా సహకరించాలని సుప్రీంకోర్టు ఆయనకు షరతు విధించింది. ఆగస్టు 5న ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను మరోసారి విచారించనుంది. ఈలోపు ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకుంటే ఆ విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి కస్టోడియల్ విచారణకు అనుమతి కోరతామని పోలీసు ఉన్నతాధికారి ఒకరు అన్నారు.

# అనుమానాలుంటే హైకోర్టుకు వెళ్లండి

**నేరుగా లేఖ రాస్తే బదులిస్తాం.. రాహుల్ గాంధీకి ఈసీ స్పష్టీకరణ**

న్యూఢిల్లీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి కొట్టిపారేసింది. అందుకు ఆస్కారమే లేదని పేర్కొంది. "ఎన్నికల ప్రక్రియపై అనుమానాలుంటే నేరుగా మాకు లేఖ రాయండి. బదులిస్తాం. అవకతవకలు జరిగినట్లు భావిస్తే హైకోర్టుకు వెళ్లొచ్చు. మహారాష్ట్ర పోలింగ్ కేంద్రాల సీసీటీవీ ఫుటేజీ కావాలంటూ పిటిషన్ దాఖలు చేయవచ్చు. అప్పుడు ఫుటేజీని న్యాయస్థానం క్షుణ్నంగా పరిశీలిస్తుంది" అని ఈసీ వర్గాలు ఆదివారం స్పష్టం చేశాయి. ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సమగ్రత, ఓటర్ల గోప్యతను ఈసీ కచ్చితంగా పరిరక్షిస్తుందని తెలిపాయి. ఓటర్ల గోప్యతపై దాడి చేయాలనుకోవడం సరైంది కాదని సూచించాయి. మహారాష్ట్రలో ఓటర్ల జాబితాను తారుమారు చేశారంటూ రాహుల్ చేసిన ఆరోపణలను ఖండించాయి. కాంగ్రెస్ అభ్యర్థులు స్వయంగా నియమించిన బూత్‌స్థాయి ఏజెంట్లు, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లను రాహుల్ అనుమానిస్తున్నారని ఆక్షేపించాయి. అసెంబ్లీ ఎన్నికలపై అనుమానాలు నివృత్తి చేయడానికి గత నెల 15న కాంగ్రెస్ నేతలను ఆహ్వానిస్తే ఎవరూ రాలేదని పేర్కొన్నాయి. ఎన్నికల్లో ప్రతికూల తీర్పు వస్తే ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం అసంబద్ధమని స్పష్టంచేశాయి.

### ప్రజాతీర్పు అపహాస్యం: ఫడ్నవీస్

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిందీ సమీక్ష చేసుకోకుండా ప్రజాతీర్పును రాహుల్ అపహాస్యం చేస్తున్నారని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించడాన్ని తట్టుకోలేక నిందలు వేస్తున్నారని ఆదివారం ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో ఆరోపించారు. శనివారం రాహుల్ కూడా అదే పత్రికకు రాసిన వ్యాసంలో మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటూ ఆరోపణలు చేయడం తెలిసిందే. "మహారాష్ట్రలో భారీగా బోగస్ ఓటర్లను చేర్పించారని, సాయంత్రం ఓటింగ్ శాతం అకస్మాత్తుగా పెరిగిందని అనడం పెద్ద జోక్. యువ ఓటర్ల సంఖ్య పెరగడం మామూలే. క్యూ నుంచున్న వారిని సమయం ముగిసినా ఓటేసేందుకు అనుమతి స్తారని తెలియదా?" అని ప్రశ్నించారు.






# ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన పలువురు జర్నలిస్టులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు, ఏవీఎన్ టీవీ న్యూస్ ఛానల్ సీఈఓ, మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు శనివారం వనస్థలిపురంలోని ఏవీఎన్ టీవీ, మహానది పత్రిక కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో పలువురు ఏవీఎన్ టీవీ సిబ్బంది, మహానది పత్రిక రిపోర్టర్లు పాల్గొని మామిడి సోమయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ యర్రమిల్లి రామారావు, సీనియర్ జర్నలిస్టు జెనుగుర్తి ఉదయ్ భాస్కర్ రెడ్డి, ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా నాయకులు గోవింద రావు తదితరులు మామిడి సోమయ్యకు బొకే శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.



## ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో బండి రమేష్ ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, జూన్ 8(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ మేరకు మోతీ నగర్ పాండురంగ నగర్లో వేం చేసియున్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రశాంత్ నగర్ లో రేణుక ఎల్లమ్మ మరియు పోచమ్మ యంత్ర విగ్రహ ప్రతిష్ట నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కే నరేష్, నాయకులు లక్ష్మయ్య, సుధాకర్ , సాత్విక్ ,శివ చౌదరి, గోవిందు ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్ భౌతికయానికి నివాళులర్పించిన సీ ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ జూన్ 8 (వాయిస్ టుడే ) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ గారి ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, వారి భౌతికకాయానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సహనుభూతి తెలిపిన రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి ఎన్. రెడ్డి..



## శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం విలేజ్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు అమ్మవారి ప్రత్యేక పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ:సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.జంగారెడ్డి, కె. హనుమంత్ రెడ్డి, కె . హనుమంతరావు, మల్లికార్జున్, నిఖిల్ రెడ్డి, అంజి రెడ్డి, శివకుమార్ మరియు న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబన్, నదీమ్ , సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మరియు అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో వివాహ వేడుకలో పాల్గొన్న బీజేపీ నాయకులు రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ జూన్ 8 (వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు కంఠం రాధా కుమార్తె వివాహంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు కాలనీవాసులు మురళీకృష్ణ భాస్కర్ సోమేశ్ తిరుపతి చిన్న మురళి ఎ.శ్రీను దాసు వెంక రెడ్డి కృష్ణ అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన భానుక నర్మద

కంటోన్మెంట్: జూన్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్ 1 లోని హనుమాన్ జీ కోఆపరేటివ్ సొసైటీ లో 36 లక్షల రూపాయల కంటోన్మెంట్ బోర్డు నిధుల తో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్

ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో అనధికార లేఔట్ లో ఎటువంటి కంటోన్మెంట్ బోర్డ్ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల నిర్మాణాధారునికి కలిగే ఇబ్బందులు మరియు కంటోన్మెంట్ బోర్డ్ ఆదాయానికి గండి పడుతుంది అని వారు తెలిపారు. గతంలో ఇక్కడ బోర్డ్ సీఈఓగా పని చేసిన సుజాత గుప్తా తీసుకున చారిత్రాత్మక నిర్ణయం వల్లనే ఈరోజు ఇక్కడ కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు అని, గుర్తు చేశారు.దాదాపు మన కంటోన్మెంట్ లో చాలా శాతం వరకు అనధికార లేఔట్ లోనే ఉన్నాయి అని,చాలా వరకు ప్రజలు అధికార,అనధికార లేఔట్ కి సంబంధించి పూర్తి పరిజ్ఞానం లేకుండా ప్లాట్లు కొన్నారు , తద్వారా వారికి భవిష్యత్‌లో ఏటువంటి బ్యాంకు రుణం రాకుండా ఉండేదని ,ఆరోజు వారి బాధలు విన్న కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సీఈవో




సుజాత గుప్త ఒక గొప్ప నిర్ణయం తీసుకొని వారికి కంటోన్మెంట్ బోర్డ్ ద్వారా అనుమతులు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేసుకునే విధంగా లి తేదీ 21/03/2020 నాడు CBR No:13(4) 13(5) &13(6) ద్వారా అనధికార లేఔట్ లో బోర్డ్ అనుమతులతో నిర్మాణం చేపట్టే విధంగా ఆనాడు వారు తీసుకున నిర్ణయం వల్ల యావత్ కంటోన్మెంట్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని వారు గుర్తు చేశారు. రాబోయే రోజులలో కూడా ప్రస్తుత కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్ అధ్వర్యంలో కంటోన్మెంట్ లో నెలకొన్న అనధికార లేఔట్ లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తామని,అనుమతులు కొరకు బోర్డ్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని నర్మదా తెలిపారు .దీని ద్వారా కంటోన్మెంట్ బోర్డ్ ఆదాయం కూడా పెరుగుతుంది అని,ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి భవిష్యత్ లో ఏటువంటి సమస్యలు లేవనెత్తకుండా ఉంటుంది అనివారు అన్నారు.

కంటోన్మెంట్ కి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన గురించి మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో వాటి పైన కూడా ప్రత్యేక దృష్టి పెడతాం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ బిజెపి అధ్యక్షులు రాకేష్,బిజెపి సీనియర్ నాయకులు రాయల కుమార్ ,బాణాల శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్ యాదవ్,బానుక సుభాష్ మరియు బిజెపి మహిళా నాయకులు,కార్యకర్తలు మరియు కాలనీ ప్రెసిడెంట్ సుంకర సత్యనారాయణ,గణపతి పటేల్,శ్రీనాథ్ ఫణి ,కాతురు శ్రీ కిషన్, చక్రవర్తి వారే, హరక్ చాంద్ పరీక్,పూజారి సూర్యపాల్,యాదండ్ల మురళి,రమేష్ కుమార్,జిల్లబోయిన హనుమంత్ యాదవ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో నిర్మించతలపెట్టిన మల్లన్న దేవాలయం భూమి పూజ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మల్లికార్జునగర్ కాలనీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఎల్లపుడు అండగా ఉంటానని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునగర్ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నాగేష్,గాలయ్య ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి నరసింహారెడ్డి, సమ్మయ్య,దీపక్,ప్రణయ్ బన్నీ, వేణు, గోపి పాల్గొన్నారు



## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని 7 హిల్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడీ ఫై కిడ్స్ స్కూల్ కు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు

### కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, జూన్ 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని పాండురంగ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఈఓ సుధాకర్, ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చయ్య , డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, రాష్ట్ర డేటా సెల్ నాయకులు విజయ భవాని, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సద్గుణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, రమేష్ నాయర్, శోభ రాజన్, ఓబిసి మోర్చ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందర్ సింగ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డ్ లను పంపిణీ

### జనసేన పార్టీ ఇంచార్జీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, జూన్ 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ నందు కూకట్ పల్లి నియోజకవర్గం లో పార్టీ క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలకు జన సైనికులకు, వీర మహిళలకు సభ్యత్వ ఐడి కార్డులను కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు రూ.ఐదు లక్షల చొప్పున అందించి వారి కుటుంబాలకు భరోసానిచ్చిన అధినేత పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఇటువంటి రూ.5 లక్షలు ఇచ్చే ఆలోచన ఏ రాజకీయ పార్టీలో లేదని కేవలం జనసేన పార్టీలోనే ఉందని అన్నారు . కూకట్ పల్లి నియోజకవర్గం లో 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలను నమోదు చేయించిన వాలంటీరులను అభినందిస్తూ రాబోయే రోజులలో జనసేన పార్టీ అధ్యక్షుడ పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి డివిజన్ కు 3000 పైచిలుకు క్రియాశీలక సభ్యత్వాలు చేయించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వము నమోదు చేయించిన వాలంటరీలు కొల్లా శంకర్ , సలాది శంకర్, దొరబాబు (వెంకట్), పోలే బోయిన శ్రీనివాస్, మత్తి శ్రీనివాస్, ప్రభు చైతన్య, పులగం సుబ్బు , భూ శంకర్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, పాదం సూర్యా, పుష్పలత జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**దళారుల మాటలు నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దు**

**లబ్ధిదారుల వద్ద ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు**

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**



జమ్మికుంట జూన్ 8 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఏనామిది ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామానికి చెందిన కోల వెంకటేష్ కోల రవి కాంత్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఫస్ట్ విడతలో రానివారు ఎవరు కూడా అదేర్య పడవద్దని ఫస్ట్ విడతలో రానీ వారికి సెకండ్ విడతలో అవకాశం ఉంటదని సెకండ్ విడ్తలో రానివారికి మూడో విడతలో అవకాశం ఉంటుందని ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇండ్ల ఇచ్చే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ గా కొనసాగుతుందని రెండో విడత మూడో విడతల్లో జమ్మికుంట మండలానికి మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా జరుగుతుందని లబ్ధిదారులు ఎవరు కూడా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోద్దని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని దళారులు తమ పద్ధతిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర కుమార్ గ్రామ ఉపసర్పంచ్ కటకం ప్రదీప్ శ్రీపతి రాములు బాసాని సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుడి పడి గీత కార్మికునికి గాయాలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 8 : బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చింతలకోటి రమేష్ అనే గీత కార్మికుడు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. రమేష్ రోజువారీగా ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడడంతో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు

## మొక్కలు నాటిన విద్యార్థి బోయిని మోక్షిత్



వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి జూన్ 8: గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన భోయిని మోక్షిత్ తన జన్మదిన పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాడు. ఈ సందర్భంగా మోక్షిత్ నాన్న రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలాగే వాటిని పరీక్షించాలని తెలియజేస్తూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు కి ధన్యవాదాలు తెలియజేశారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 8 : బోయినపల్లి మండలం తడగొండలో నీ పోచమ్మ తల్లిని ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి తో కలిసి దర్శించుకున్నారు. పోచమ్మ ఆలయ పున ప్రతిష్టా లో భాగంగా గత వారం క్రితం నూతన ఆలయంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించగా ఆదివారం గ్రామస్తులందరూ పోచమ్మ బోనాలు నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వేద అచిర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ , ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి,నాయకులు దయ్యాల రాజశేఖర్, నాగుల వంశీ, గుడి రాజశేఖర్ రెడ్డి, మహ్మద్ హుస్సేన్, సంబ లక్ష్మీ రాజం, తదితరులు ఉన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి

### ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర అధ్యక్షుడు వై వి



హైదరాబాద్ : జూన్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) ఎటువంటి వేతనాలు లేకుండా అహర్నిశలు ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా హెల్త్ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ,పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా పాయింట్ లో ప్రత్యేకంగా నిర్వహించబోయే సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నారని వారందరినీ దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులను గుర్తించి ఆర్థిక భరోసా కల్పించాలని అదేవిధంగా ,పోలీసుల నుండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసు భరోసా కార్డులు ఇవ్వాలని తెలిపారు.ఇంతే కాకుండా అక్కడక్కడ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తమ అసోసియేషన్ ఖండిస్తుందని జర్నలిస్టులకు తగిన రక్షణ ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నియోజకవర్గాలలో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.



## పుస్తే మెట్టెలు అందించిన లయన్స్ క్లబ్ చైర్మన్

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన యువతి వివాహానికి ఎల్లారెడ్డి పేట లయన్స్ క్లబ్ చైర్మన్ కోట సతీష్ పుస్తె మెట్టెలు అందించి పెండ్లికి అండగా నిలిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పేట కు చెందిన ఎనగందుల శాంత – దేవయ్య ల కూతురు అనూష వివాహం ఇల్లంతకుంట మండలం పత్తికుంట పల్లె కు చెందిన ఓ యువకుడితో వివాహం జరుగనుండగా పుస్తే మెట్టెలు అవసరమని స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ దృష్టికి వదువు తల్లిదండ్రులు తీసుకువెళ్లగా వీరి కుటుంబ పరిస్థితి ఎల్లారెడ్డి పేట లయన్స్ క్లబ్ చైర్మన్ కోట సతీష్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన మానవత్వ హృదయంతో స్పందించి పుస్తె మెట్టెలు పంపించగా వాటిని స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ వదువు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ పంజా సంపత్ కుమార్, హిమాలయ ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యులు దరిపెల్లి రమేష్, ఐకెపిసిసి లద్దునూరి రమణ యాదవ్ లు పాల్గొన్నారు. పుస్తే మెట్టెలు అందించిన లయన్స్ క్లబ్ చైర్మన్ కోట సతీష్ కు సహకరించిన మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ కు వదువు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## తిప్పాపూర్‌లోని గోశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గోశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**కోడెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా : తిప్పాపూర్ లోని కోడెల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం తిప్పాపూర్ లోని గోశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గోశాలలో ఉన్న ఆరోగ్యవంతమైన కోడెలు స్థానిక రైతులకు ఉచితంగా సోమవారం నాడు పంపిణీ చేస్తున్నామని, కోడెల పంపిణీకి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కోడెల పంపిణి చేసే రైతులకు సంబంధించి సంపూర్ణ వివరాలు సేకరించాలని, రైతుల దగ్గరి నుంచి డిక్లరేషన్ తీసుకున్న తర్వాత మాత్రమే వాటిని పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గోశాలలో అనారోగ్యంగా ఉన్న కోడెల ఆరోగ్య స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనారోగ్యంతో ఉన్న కోడెల కు పశువైద్య అధికారులు చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్ తెలుసుకున్నారు. గోశాల పరిసరాలను శుభ్రం చేసి, గడ్డిని తొలగించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్, పశు వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ గోశాల కోడెల మృతికి మంత్రి కొండా సురేఖే కారణం

### చల్మెడ లక్ష్మీనరసింహారావు



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రాజన్న గోశాలలో కోడెల మృత్యువాత పడుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు గోశాలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. కోడెల మరణానికి ప్రధాన కారణం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖేనని ఆయన ఆరోపించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు గోశాలను ఎన్నడూ రాజకీయం చేయలేదని, ఇప్పుడు మంత్రి చేసే తప్పంతా చేసి ఎదుటివారిపై బురదజల్లేలా వ్యవహరిస్తున్నారని చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. కలెక్టర్ కన్వీనర్ గా ఉండి ఒక్కో రైతుకు రెండు కోడెలు ఇవ్వాల్సిన నిబంధనలను మంత్రి సురేఖ తుంగలో తొక్కి, తన సిఫారసు లేఖ మీద గీసుకొండ రాంబాబుకు 60 కోడెలను ఇచ్చింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ 60 కోడెల్లోని 49 కోడెలు మాయమైంది నిజం కాదా అని, ఈ విషయం అన్ని పత్రికల్లో, చానెళ్లలో వచ్చిందని గుర్తుచేశారు. దీనికంతటికి కారణం, అసలైన ముద్దాయి మంత్రి సురేఖనే అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి చేసిన నిర్వాకం వల్ల డిసెంబర్ 1 నుండి కోడెల పంపిణీ ఆపితే, 500 ఉండాల్సిన స్థానంలో 1300కు కోడెల సంఖ్య చేరిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నిస్తూ, అసలైన రాజకీయం ఎవరు చేస్తున్నారో ఆలోచన చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అవగాహన లేకుండా కోడెలన్నీ లంపి స్కిన్ వచ్చి చనిపోతున్నాయని అంటున్నారని, అయితే వెటర్నరీ డాక్టర్లు మాత్రం సరైన పోషకాహారం అందక చనిపోతున్నాయని చెప్పారని లక్ష్మీనరసింహారావు తెలిపారు. సరైన పోషణ లేక కోడెలు చనిపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 10 టన్నుల పశుగ్రాసం వస్తుందని అంటున్నారని, కానీ రెండు టన్నులు కూడా గోశాలకు రావడం లేదని, మిగిలిన గడ్డి ఎవరు మేస్తున్నారు, నెలకు 5 లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ఆయన ప్రశ్నించారు. బీహార్ లో గడ్డి స్కాం లో మంత్రి ఇరుక్కున్నట్లే ఇక్కడ కూడా ఎవరో ఒకరు ఇరుక్కుంటారని ఆయన హెచ్చరించారు. కోడె మొక్కులతో ఏటా 22 కోట్లు వస్తున్నాయని, అందులో కేవలం 18 లక్షలు ఖర్చు పెడితే కోడెలు బాగుంటాయని చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.

జూన్ 15 నుండి ఆలయాన్ని మూసివేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేశారని, రాజన్న సన్నిధికి నిత్యం 20 వేలకు పైగా భక్తులు వస్తుండగా కనీసం వారికి కూడా సరియైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదని, గంట తరబడి నిరీక్షించి క్యూ లైన్ లోనే భక్తులు పడిపోతున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం తయారుచేసిన నమూనా చిత్రాలు, ప్లాన్ ఇంకా నడుస్తున్నాయని, పత్రికలలో ఇవే ప్రచురితమవుతున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన ఛాయాచిత్రాలు అభివృద్ధి పేరుతో పత్రికల్లో వస్తున్న కథనాలను కాంగ్రెస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటుందని, ఇవే ఉంటాయా మరి మారుతాయా అని, కనీస మీ డీపీఆర్ అయినా ఎవరికైనా వివరించారా అని ఆయన ప్రశ్నించారు.

కోడెల మృతికి కారణం అధికారులా, ఈవోనా మరి ఇంకెవరు అని ప్రశ్నిస్తూ, దురదృష్టం ఏమిటంటే కోడెల మృతి పట్ల, గోశాల నిర్వహణ పట్ల మంత్రికి అవగాహన లేదని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితులు మళ్ళీ రావద్దని, వీరి చేతగానితనం, అసమర్థ పాలన వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన రాజన్న కోడెల సంరక్షణ సరిగా చేపట్టాలని, రద్దీకి తగినట్లు సౌకర్యాలు కల్పించాలని, తక్షణమే సంబంధిత వారిపై చర్యలు తీసుకొని గడ్డి స్కామ్‌లో కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, రాఘవరెడ్డి, పొలస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, నరాల శేఖర్, జోగిని శంకర్, ముద్రకోలు వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, మాడిశెట్టి కృపాల్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, మల్లేశం, లగిశెట్టి మల్లేశం, జడల శ్రీనివాస్, మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు మ్యాకల రవి, బాబు, శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, రాము, శ్రీనివాస్ నాయకులు పోతూ అనిల్ కుమార్, సందీప్, మధు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, పర్వేజ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 9 జూన్ 2025

# రాచర్ల బొప్పాపూర్‌లో జ్వరంతో మూడేళ్ల చిన్నారి మృతి



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో అధిక జ్వరంతో చికిత్స పొందుతూ మూడేళ్ల చిన్నారి మృతి. మోతుకు రామచంద్రం రవళి దంపతుల కుమార్తె హిమాన్సి (3) శనివారం జ్వరం రావడంతో స్థానిక ఆర్ఎంపీకి చూపించడంతో వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లండి అని సూచించడంతో స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించి మెరుగైన వైద్యానికి కరీంనగర్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా ఆదివారం ఉదయం మృతి చెందినట్లు సమాచారం. కాగా తండ్రి బ్రతుకుతెరువు నిమిత్తం గల్ఫ్ వెళ్ళాడు. తనకు ఇద్దరు కూతుర్లు కాగా చిన్న కూతురు విష జ్వరంతో మృతి చెందినట్లు సమాచారం. బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి, కోరారు.



# దేవాలయాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పిల్లుట్ల రఘు

**నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం - పిల్లుట్ల రఘు**

**ఆలయాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటది**

హుజుర్ నగర్ జూన్08 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలోని ఎంతో అంగ రంగ వైభవంగా నిర్మించుకున్నటువంటి దేవాలయాల ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పాల్గొని ఆ దేవుని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. దేవాలయాల ప్రతిష్ట నిర్మాణానికి,100000 ,లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు అనేక దేవాలయాల అభివృద్ధికి, బొడ్రాయి , ధ్వజ స్తంభం కార్యక్రమాలకు నా వంతు సహకారం అందించ అదేవిధంగా రాబోయే రోజుల్లో హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి ప్రధాన పార్టీలో నిలబడి హుజూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామస్తులు దేవాలయం కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు, హుజూర్ నియోజకవర్గ ఇన్చార్జి కాకునూరి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కోదాడ/నడిగూడెం: జూన్8 (వాయిస్ టుడే ప్రతినిధి) జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి , తదితరులు హాజరవుతున్నారని చెప్పారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-08 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలోని జిల్లా పరిషత్ హై రెండు వేల నాలుగు రెండు వేల ఐదు బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇరవై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూసాల లోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అందరూ హాజరై అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్ లక్ష్మణ్ , ప్రవీణ్ కుమార్, వేణు కుమార్, విజయ, వనజ , పద్మతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..






# బత్తుల యశోద జీవితం స్ఫూర్తి దాయకం...

**నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఆమె జీవితం...**

**బత్తుల యశోద సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**



సూర్యాపేట/నూతనకల్ : జూన్ 8(వాయిస్ టుడే ప్రతినిధి). బత్తుల యశోద జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారంసూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం ఎల్కపల్లి గ్రామంలో నిర్వహించిన సిపిఎం సీనియర్ నాయకురాలు బత్తుల యశోద సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన ఎల్కపల్లి గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన బత్తుల యశోద తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసంపని చేసినగొప్ప నాయకురాలు అని అన్నారు.చదువు, సంధ్య లేకున్నా పార్టీ నిర్ణయాలను,విధానాలనుతూచా తప్పకుండాఅమలు చేశారని అన్నారు.ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. ఎలకపల్లి గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో బత్తుల, తోనకనూరి, దూదిగాం కుటుంబలు ప్రముఖ పాత్ర పోషించారనిగుర్తు చేశారు.పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడినత్యాగశీలి బత్తుల యశోద అన్నారు. బత్తుల యశోద గ్రామ వార్డు నెంబర్ గా పనిచేసి గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.వ్యవసాయ కార్మిక సంఘంలో, మహిళా సంఘంలో పనిచేసి వార్డు మెంబర్ గా గెలిసి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందన్నారు. వారి పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా ఆశయాలను ఇచ్చారని అన్నారు. వారి పెద్ద కుమారుడు బత్తుల జనార్ధన్ పార్టీ నాయకుడిగా పనిచేస్తూ గ్రామంలో సిపిఎం పార్టీని నిలబెట్టడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తూగ్రామంలో వచ్చినప్రజా సమస్యలనునిక్కచ్చిగా మాట్లాడివాటిని సామరస్యంగాపరిష్కరించడంలో బత్తుల యశోద ఆమె భర్త కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లోతాను నమ్మిన సిద్ధాంతానికినిలబడికడదాకా కమ్యూనిస్టు యోధుడుగా నిలబడి ఆ గ్రామ ప్రజల మనసులను చురగున్నమంచి వ్యక్తిత్వం కలిగిన గొప్ప నాయకురాలు యశోద అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బత్తుల యశోద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సంతాప సభలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. సిపిఎం గ్రామ కార్యదర్శి చూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినఈ ఈ సంస్మరణ సభలోసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,ఋర్ర శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డీ అంజిబాబు, సిపిఎం పార్టీ మద్దిరాల మండల కార్యదర్శి పోలోజు సైదులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ లు తో ఋకునూరి ఉప్పలయ్య, దూదిగాం ఎల్లయ్య, మహిళా సంఘం నాయకురాలు దూదిగా%శీ% మంగమ్మ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తొట్ల లింగయ్య, బొజ్జ శ్రీనివాస్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల యశోద కుటుంబ సభ్యులు బత్తుల జనార్ధన్, బత్తుల సాయిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఉచిత కరాటే శిబిరం

**వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్, ట్రోఫీలు, మెడల్స్, ప్రధానం**

**మంకీ ఫిస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జి సతీష్**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-08 వాయిస్ టుడే: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కరాటే శిక్షణ శిబిరం ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్ ప్రోగ్రాం, పలు విభాగాల్లో బెల్టులు, ట్రోఫీలు మెడల్స్, లను విద్యార్థిని విద్యార్థులకు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐల రమేష్, ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ చొప్పరి సుమన్, కోశాధికారి సుంక వేణు, సీనియర్ కరాటే మాస్టర్ అమిరి శెట్టి తిరుపతి చేతుల మీదుగా హర్ష వర్ధన్ గ్రీన్ బెల్ట్,అభినయ్ ఆరెంజ్ బెల్ట్, విఘ్నేష్ ఆరెంజ్ బెల్ట్, సమన్వయ ఆరెంజ్ బెల్ట్,చరిష్మా ఎల్లో బెల్ట్, మేఘన ఎల్లో బెల్ట్, మీనాక్షీ ఎల్లో బెల్ట్ , సమర్నిత ఎల్లో బెల్ట్ మెడల్స్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పిటిసి, ఐల రమేష్ మాట్లాడుతూ కరాటే తో శారీరక దారుఢ్యనికి మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం, పెరుగుతుందని ఆత్మరక్షణకు కరాటే తోడ్పడుతుందన్నారు. తల్లిదండ్రులు, చిన్నారులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం మెడల్స్ సర్టిఫికెట్స్ ట్రోఫీ, మెడల్స్ అందుకున్న విద్యార్థిని విద్యార్థులను మంకీ ఫీస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జి సతీష్, గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మదన్ కుమార్ సార్ ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు కొమురవెల్లి భాస్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, కొలిపాక రవీందర్, బూడిద స్వామి, కలగూర విజయకుమార్, ఎండి ఖాసిం, ప్రకాష్, కొమురయ్య, వేల్పుల సాగర్, జాన్వి శ్రీనివాస్, కామణి వెంకటేశం, కామణి శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టు సాదుల సుగుణాకర్, అడిగొప్పుల నరేష్, తిరుమల రమేష్, నిట్టూరి శ్రీనివాస్, దృడం లింగమూర్తి, రమణ, బైరగోని ప్రభాకర్, వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏండ్ల కల నెరవేరిన ఆనందం ఒకవైపు కొనుక్కున్న భూమి పోతుందని బాధ ఒకవైపు



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 8 హుస్నాబాద్ నియోజకవర్గం: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం బొడిగపల్లి గ్రామం చాలా సంవత్సరాలుగా రోడ్డు లేక ప్రజలు చాలా రకాలుగా ఇబ్బందులుపడ్డారు అయితే ఇన్ని సంవత్సరాల కల ఫలించిన వేళ గ్రామస్తుల ఆనందం ఒకవైపు కష్టపడి కొనుగోలు చేసిన మా భూముల నుండి మా వైపు ఎక్కువ ఓవైపు తక్కువ కొలతలతో మాకు అన్యాయం జరుగుతుందని భూ యజమాని కోదాటి అంజలి ఆవేదన వివరాల్లోకి వెళితే బొడిగపల్లె గ్రామంలో నూతనంగా రోడ్డును నిర్మించి తలపెట్టినారు అయితే గ్రామానికి చెందిన కోదాడ అంజలికి 240/%ట% సర్వే నెంబర్లు మూడెకరాల 27 గుంటల భూమి ఉంది అయితే ధరణి సంస్థ వారు రోడ్డు నిర్మించే క్రమంలో తమ వైపు ఎక్కువగా తమ భూమిని లాక్కుంటున్నారని అవతల వైపు తక్కువగా తీసుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయితే భూ యజమాని గ్రామస్తులు నిలదీస్తుంటే భూ యజమాని కోదాటి అంజలి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మేము అడ్డు కాదని గ్రామం బాగుపడాలని మాకు ఉందని కానీ రెండు వైపులా సమానంగా భూమి తీసుకుంటే మాకు కూడా సంతోషంగా ఉంటుందని మేము కూడా ఊరి అభివృద్ధి కోసం మా భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కానీ ధరణి యజమాన్యం ఇష్టానుసారంగా ఒకవైపు ఒకరకంగా ఇంకొక వైపు ఇంకో రకంగా చేస్తుందని వారి యొక్క ఆవేదనను తెలియజేశారు అయితే నిన్న రోడ్డుకు వేసే క్రమంలో కొంత కొంత గొడవ జరగడంతో పోలీసులు సంఘటన స్థలం చేరుకొని ఇరువర్గాలకు నచ్చచెప్పి ఆపే ప్రయత్నం చేశారు చాలా సేపు రసాభాససభ్యులు గ్రామస్తులు అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదని గ్రామస్తుల వాదన ఒకవైపు మా భూమి కోల్పోతున్నాం అన్యాయంగా అంటూ యజమాని ఆవేదన మరొకవైపు ఇలా సమస్య సమస్యగానే మిగిలిపోయింది ఇకనైనా అధికారులు ధరణి యజమాన్యం ప్రజల యొక్క మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని ఇరువర్గాలు నష్టపోకుండా గ్రామ అభివృద్ధికి అందరూ తోడ్పాటు అందించాలని ఆశిద్దాం.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**తెలంగాణ అంబేద్కర్ సంఘం**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 8 హుస్నాబాద్ నియోజకవర్గం మనదేశంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి ప్రపంచ వ్యాప్తంగా పోగుపడుతున్న ఈ వ్యర్థాల్లో ఐదో వంతు ఇండియా ఏటా ఒక్కో భారతీయుడు సగటున 11 కిలోల ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నట్లు అంచనం అలా దేశంలో సంవత్సర కాలంలో 93 లక్షల టన్నుల వ్యర్థాలు పోగుపడుతుంటే అందులో సుమారు 30 లక్షల టన్నులను పర్యావరణంలోకి వదిలేస్తున్నారు .ప్లాస్టిక్ సంచులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ సామాగ్రి, జెండాలు, ఇయర్ బర్డ్స్ వంటి వస్తువుల వాడటం తగ్గించాలని లేకపోతే మనుషులు ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ మరియు సంతాన అభివృద్ధి కలగడం లేదని సంస్థలు చెపుతున్న తరుణంలో ఈ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇప్పటికే ప్రమాదకర ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేలతో పాటు జల ,వాయు కాలుష్యం మితిరిపోయింది .ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రభుత్వాలు మాత్రమే అరికట్టలేవు ఇది అందరి బాధ్యతగా భావించాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ,వ్యాపారులు ప్రజలు కలిసికట్టుగా కృషిచేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది . ప్లాస్టిక్ కు బదులుగా వస్త్ర సంచులు, జనపనార వినియోగం పెరిగిన చోటల్లా ప్లాస్టిక్ వినియోగం గణనీయంగా తగ్గడం జరుగుతుంది కావున ఈ స్ఫూర్తిని అంతట కనబరిచవలసిన అవసరం ఉందని అన్నారు.

# కరకట్ట పనులు వేగంగా పూర్తి చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**



( భద్రాచలం, జూన్ 08 ) భద్రాచలం సమస్యలను విస్మరిస్తున్న ప్రజా ప్రతినిధులు ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలు లు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించ్చారు. భద్రాచలం లోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనుల జాప్యం తో మరోసారి భద్రాచలం పట్టణ ప్రజలకు ముంపు భయం పట్టుకున్నదని. వెంటనే కరకట్ట పనులకు కావలసిన నిధులను కేటాయించి పనులను వేగవంతం చేయడంతో పాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న స్లూ ఈజ్ ల మరమ్మతులు చేపట్టి భద్రాచలం పట్టణాన్ని గోదారి ముంపు నుండి కాపాడాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశం లో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరటం లేదని ప్రతి సంక్షేమ పథకంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అత్యంత గందరగోళంగా తయారైందని అధికారులు ప్రకటించిన పేర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న పేర్లకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఎవరిష్టం వచ్చినట్టు వారు లబ్ధిదారుల పేర్లు ప్రకటిస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ పార్టీల జోక్యాన్ని సహించేది లేదని అధికారులు చిత్తశుద్ధితో సర్వే నిర్వహించి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మచ్చ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హడావుడిగా శంకుస్థాపన చేసిన కర్కట పనులను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న తుమ్మల పొంగి రెడ్డి నిధులు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవటం తప్ప ఇష్టంగా కరకట్ట నిర్మాణానికి ఎంత నిధులు అవుతాయో కనీస అంచనా కూడా వేయటం లేదని అన్నారు. ఇరిగేషన్ అధికారులు అంచనా ప్రకారం కరకట్ట నిర్మాణానికి 100 కోట్లు ఖర్చు అవుతాయని నివేదికిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 30 కోట్ల అంచనా తోనే పనులు చేస్తుందని దాని ఫలితంగా మరోసారి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ కూనవరం రోడ్డు శాంతినగర్ రామాలయ పరిసర ప్రాంతాలు ముంపుకి గురికాక తప్పదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మంత్రులు జోక్యం చేసుకొని కరకట్ట నిర్మాణానికి కావలసిన విధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా స్థానిక సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని సర్వేల సందర్భంగా వచ్చిన సమస్యలపై దశల వారి ఉద్యమాలకు పార్టీ శ్రీకారం చుడుతుందని అన్నారు. ఈ సమావేశం లో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సున్నం గంగ, ఎర్రం శెట్టి వెంకట రామారావు,పారేలి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, నాదెండ్ల లీలావతి, ఉస్తెల జ్యోతి, కొలగాని రమేష్, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీనివాస్, కొరాడా శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, ఎస్. అజయ్ కుమార్, అంబుజీ రత్నం, కనక శ్రీ పాల్గొన్నారు